క్లుప్తంగా

తాగునీటి సమస్య లేకుండా చూడాలి


సమస్యలు తెలుసుకుంటున్న మనాలీ ఠాకూర్

యైటింక్లయిన్‌కాలనీ: వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు, సిబ్బంది చూడాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17, 18వ డివిజన్లలో మంగళవారం పర్యటించారు. మహిళలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్ ఏరియాలో ఎలాంటి ఇబ్బందులున్నా చెప్పాలని, ఎమ్మెల్యే వెంటనే సమస్యలు పరిష్కరించేలా తగు చర్యలు చేపడతారన్నారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, దేవనపల్లి చక్రపాణి, జక్కుల దామోదర్‌రావు, రాజు, రాములు, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ కేంద్రానికి స్థలం పరిశీలన


అతిథి గృహాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని రోడ్లు భవనాలశాఖ అతిథి గృహంలో మహిళా సంఘాలతో విద్యార్థుల దుస్తులు కుట్టేందుకోసం కేంద్రం ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా అధికారుల సూచన మేరకు ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశించడంతో మంగళవారం పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, సీవో స్వరూపరాణి ఉన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

రామగిరి: మండలంలోని రత్నాపూర్ హనుమాన్ ఆలయంలో మంగళవారం భక్తులు పూజలు చేశారు. హనుమాన్ విగ్రహాన్ని సింధూరంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం

గోదావరిఖని: కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. డివిజన్లలో ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరించాలని, వారి ఫోన్ నంబర్లను సేకరించాలని సూచించారు. ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాగూర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

సీతారామాలయంలో వసంతోత్సవాలు


హోమంలో భక్తులు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని సీతారామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా వసంతోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం హోమాలు, లలిత సహస్రనామాలు నిర్వహించారు. అర్చక పూజారులు దత్తాత్రేయ శర్మ వేదమంత్రాలతో హోమం జరిపించారు.

కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రం ముద్రించండి

యైటింక్లయిన్‌కాలనీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని భీమా కోరేగావ్ సేవా సమితి నాయకులు కోరారు. యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేశారు. నాయకులు మహేశ్, సాగర్, అరుణ్, వెంకటస్వామి, శేఖర్, కిషోర్ కుమార్, రాజ్‌కుమార్, సంపత్ పాల్గొన్నారు.

కుట్టుశిక్షణతో స్వయం ఉపాధి

- జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో ముగిసిన శిక్షణ
- నైపుణ్యం పొందిన 410 మంది మహిళలు


సుల్తానాబాద్‌లో కుట్టుశిక్షణలో మహిళా సంఘాల ప్రతినిధులు

సుల్తానాబాద్: కుట్టుశిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు డీఆర్‌డీఏ సౌజన్యంతో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు స్వచ్ఛంద సంస్థలు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. గత నెల 22 ప్రారంభమైన శిక్షణ ముగిసింది. ఈ శిక్షణ ద్వారా మహిళలు, యువతులు స్వయం ఉపాధి పొందానికి అవసరమైన నైపుణ్యం అందించారు.

జిల్లాలో శిక్షణ కేంద్రాలు..

మంథని నియోజకవర్గం మంథని, ముత్తారం, పెద్దపల్లి, రామగిరి, కమాన్‌పూర్, మంథని అర్బన్ 120 మంది సభ్యులు, సుల్తానాబాద్ మండల కేంద్రంలో సుల్తానాబాద్ అర్బన్, సుల్తానాబాద్ రూరల్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి 120 మంది మహిళా సంఘాల సభ్యులు, అంతర్గాం మండల కేంద్రంలో అంతర్గాం, ధర్మారం ,పెద్దపల్లి అర్బన్ ప్రాంతాలకు 80 మంది, రామగుండంలో రామగుండం అర్బన్‌లో 90 మంది శిక్షణ పూర్తి చేశారు.

కొలతల్లో ఇబ్బందులు రాకుండా..

మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష శిక్షణ ఇప్పించడంతోపాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందించడానికి దోహదపడుతుందని భావించారు. గతంలో ఏజెన్సీలకు అప్పగించగా దుస్తుల కొలతల్లో తేడాలు రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అలాకాకుండా ఉండాలన్న ఉద్దేశంతో విద్యార్థుల కొలతలు తీసుకొని కుట్టే అవకాశాన్ని మహిళా సంఘాల సభ్యులకు అందించినట్లు సమాచారం.

ఆదర్శంగా నిలుస్తాం



డీఆర్‌డీవో, కలెక్టర్ కుట్టుశిక్షణతో మాకు ఉపాధిమార్గం చూపించారు. మహిళా సంఘాల సభ్యులు వారి కాళ్లపై వాళ్లు నిలుచేలా చేశారు. మాకు ఇచ్చిన లక్ష్యాన్ని సమయంలో పూర్తిచేసి ఆదర్శంగా నిలుస్తాం. ప్రభుత్వం మహిళా సంఘాలను ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోచన బాగుంది. – సోనాకుల మీనా, సంఘం సభ్యులు, సుల్తానాబాద్

పదిరోజుల్లో శిక్షణ పూర్తి



శిక్షణకు ఎంపిక చేసిన సభ్యులకు 10రోజుల్లో శిక్షణ పూర్తి చేశా. ఎంపిక చేసిన సభ్యులకు కొలతలు తీసుకోవడం ఎలా, బట్ట కటింగ్ చేయడం ఎలా, కుట్టడం ఎలా అనేవి నేర్పాను. కుట్టుశిక్షణలో సంఘాల సభ్యులు నైపుణ్యం నేర్చుకున్నారు.
– వసుంధర, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్, శిక్షకురాలు, సుల్తానాబాద్

కలెక్టర్ చొరవతో..



కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేశాం. ప్రభుత్వం నుంచి మహిళా సంఘాలకు స్టిచ్చింగ్‌కు ఇవ్వాలి. క్లాత్ అందజేసిన తర్వాత వెంటనే వారికి అందజేస్తాం. వేసవి సెలవులు పూర్తయ్యి స్కూళ్లు ప్రారంభించే నాటికి దుస్తులు అందజేస్తాం.
– కాళిందిని, డీఆర్డీవో, పెద్దపల్లి

నేడు ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర


మాట్లాడుతున్న సంఘం నాయకులు

గోదావరిఖనిటౌన్: రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ, గీతా పారిశ్రామిక సహకారం సంఘం ఆధ్వర్యంలో బుధవారం రేణుకా ఎల్లమ్మ దేవతా మూర్తి ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర ఘనంగా నిర్వహించనున్నట్లు సహకార సంఘం, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదురుగా నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు మాట్లాడారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు ఉత్సవ విగ్రహాలను స్థానిక మార్కండేయకాలనీ శివాలయం నుంచి రాజేశ్ థియేటర్ మీదుగా నూతన ఆలయం వరకు ఉత్సవ మూర్తుల ఊరేగింపు, గురువారం శాంతి హోమం, దేవతా ఆహ్వానం, 4న వేద పాఠశాల నిర్వాహకులు బ్రహ్మశ్రీ దుద్దిళ్ల మనోహర అవధానిచే యంత్ర, రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గౌడ సంఘం నాయకులు మేరుగు హన్మంత్‌గౌడ్, మేరుగు యాదగిరిగౌడ్, బాలసాని స్వామిగౌడ్, కోట రవిగౌడ్, వంగ శ్రీనివాస్‌గౌడ్, మోడం సురేందర్, గూడూరి రవి, శ్రీధర్‌గౌడ్, గడ్డం రవి, బొల్లం సురేశ్, నేరెళ్ల భీమయ్య, పైడిపల్లి రామ్మూర్తి, మూల అశోక్, బెండె నాగభూషణం, నేరెళ్ల దామోదర్, మండ రమేశ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలి

గోదావరిఖని: వేసవిలో ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకుని కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ కోరారు. ఆర్జీ–2 డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అధిక వేడిలో పనిచేయడం మూలంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురవుతున్నారన్నారు. ప్రతీ ఏటా మాదిరిగానే వేసవిలో సివిక్, తోటమాలి, నర్సరీ సెక్షన్లలో పనివేళలు మార్చాలన్నారు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు షిఫ్టులు మార్చాలన్నారు. రీజియన్ అధ్యక్షురాలు డి.బుచ్చమ్మ, లక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

గోదావరిఖని: స్థానిక సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతితో బదిలీపై వెళ్తున్న డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్‌ను మంగళవారం సన్మానించారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీఎం లలిత్‌కుమార్ సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. అలాగే పదోన్నతిపై మేనేజర్‌గా వెళ్తున్న డి.రమేశ్‌ను సన్మానించి రిలీవ్ ఆర్డర్ అందజేశారు. ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు. పదోన్నతిపై వెళ్తున్న కిరణ్‌రాజ్‌కుమార్‌ను ఆయన చాంబర్‌లో కలిసి సింగరేణి అధికారుల సంఘం నాయకులు పొనుగోటి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, స్వామి, రంగు శ్రీనివాస్ సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

అధికారికి సన్మానం


సన్మానిస్తున్న జీఎం నాగేశ్వరరావు

రామగిరి: ఆర్జీ–3 ఏరియా ఎస్‌వోటూ జీఎంగా విధులు నిర్వహిస్తున్న గుంజపడుగు రఘుపతి కార్పొరేట్ హెచ్‌ఆర్డీ జీఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా మంగళవారం ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు సన్మానించారు. అధికారులు పి.శ్రీనివాసులు, పి.డి.సుధాకర్, నారాయణ, కోల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనిస్థలాల సందర్శన

రామగుండం: గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించేందుకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్ అంతర్గాం గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధిహామీ పని స్థలాలను సందర్శించారు. వేసవిలో కూలీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఎదురైతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు.

మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

రామగిరి: అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్టేట్ సెక్రటరీ ఓడేటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని సెంటినరికాలనీలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజల దగ్గర డబ్బులు అధికంగా వసూలు చేయడంతో పాటు సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన ఎల్‌ఆర్‌ఎస్, రాజీవ్ యువ వికాసం కోసం మీసేవా కేంద్రాలకు వెళ్లే వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే సర్వర్ రావడం లేదని వెనక్కి పంపిస్తున్నారన్నారు. అధికారులు పర్యవేక్షించి ప్రతీఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• మహాసభలు విజయవంతం చేయాలి

ధర్మారం: రాష్ట్ర బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 8న సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న రెండో సభలను విజయవంతం చేయాలని ధర్మారం మండల కేంద్రంలో యూనియన్ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎదుల్ల అంజయ్య ఆధ్వర్యంలో నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు బిరుదుల మల్లయ్య, ఉపాధ్యక్షుడు గోలాడ స్వామి, మోహన్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాదాసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సున్నం లక్ష్మణ్, ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.

• బ్రాస్‌బ్యాండ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కాల్వశ్రీరాంపూర్: ప్రభుత్వం బ్రాస్‌బ్యాండ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇనుగాల రాజయ్య కోరారు. సుల్తానాబాద్‌లో 8వ తేదీన జరగనున్న బ్రాస్ బ్యాండ్ వర్కర్ల మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. రాజయ్య మాట్లాడుతూ బ్యాండ్ వృత్తిదారులను ప్రభుత్వం కళాకారులుగా గుర్తించాలని, బీమా సౌకర్యం ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ సాహెబ్ హుస్సేన్, బ్యాండ్ వర్కర్లు ఎండీ బాసిమియా, కన్నూరి రాజయ్య, పాల ఎల్లయ్య పాల్గొన్నారు.

• శ్రీరామనవమికి ఏర్పాట్లు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలో ఉన్న పలు ఆలయాలను శ్రీరామనవమికి ముస్తాబు చేస్తున్నారు. మున్సిపల్ కార్మికులు ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. మంగళవారం ట్రాక్టర్‌తో పిచ్చి మొక్కలు తొలిగించి, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్‌కు సూచించారు. దీంతో కార్మికులు పరిసరాలను శుభ్రం చేసే పనిలో ఉన్నారు.

• మృతుడి నేత్రాలు సజీవం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి తోట రాజయ్య(62) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మృతుడి కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో వారు రాజయ్య నేత్రాలు దానం చేసేందుకు ముందుకు రావడంతో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నేత్రాలను సేకరించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, భీష్మాచారి, సానా రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎస్.వాసు, ఎల్వీప్రసాద్ ఐబ్యాంక్ టెక్నీషియన్ పి.ప్రదీప్‌నాయక్ ఉన్నారు.

• 'ఆపరేషన్ కగార్ దాడులు ఆపాలి'

సుల్తానాబాద్: ఆపరేషన్ కగార్ దాడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సీపీయూఎస్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేశ్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అమాయక ఆదివాసీసులకు అండగా ఉన్న మావోయిస్టులను చంపుతున్నారని వాపోయారు.

• పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ

రామగిరి: పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి తెల్లకార్డు ఉన్న ప్రతీ వ్యక్తికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని అన్నారు.

• వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని ఇందుర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలను తనిఖీ చేశారు.

• రామాలయానికి బోరు మోటారు అందజేత

జూలపల్లి: మండలంలోని తేలుకుంటలోని రామాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి బోరు మోటారు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సమక్షంలో బోరుకు మోటారు బిగించి ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు కోటగిరి శంకర్, శాంతికిరణ్, మారం శ్రీనివాస్, చిప్ప శ్రీకాంత్, శేఖర్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, నందయ్య, సంతోష్, స్వామి, శ్యామల ఉన్నారు.

• ఎండాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

మంథని: మండలంలోని సిరిపురం గ్రామంలో గద్దలపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఖమ్మంపల్లిలో ఒకరిపై ఒకరు దాడి

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లిలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తీర్థాల కొమురయ్య అదే గ్రామానికి చెందిన తీర్థాల సురేశ్, రాకేశ్ ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనలో ఇరువురికీ గాయాలవడంతో మంథని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చింది కానీ ఫిర్యాదు అందలేదని ఎస్సై నరేశ్ తెలిపారు.

సింగరేణి వార్తలు

'ఖని'లో శరవేగంగా అభివృద్ధి పనులు


మాట్లాడుతున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.15కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం , రూ.3కోట్లతో గోదావరి తీరంలోని సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఏరియాలో 530 నూతన క్వార్టర్లు నిర్మించేందుకు యాజమాన్యం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. కాలం చెల్లిన యంత్రాల స్థానంలో నూతన షావల్స్, డోజర్లు, గ్రేడర్, వాటర్‌ట్యాంకర్ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. జీడీకే–1వ గనిలో ఆరు నూతన ఎస్‌డీఎల్ యంత్రాలను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఏరియాలో వందశాతం బొగ్గు ఉత్పత్తి

ఆర్జీ–1 ఏరియాలో వందశాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు. ఏరియాలో 49.40లక్షల టన్నుల లక్ష్యానికి గాను 49.64లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి నిర్దేశిత లక్ష్యాల్లో వందశాతం సాధించినట్లు వెల్లడించారు. ఏరియాలోని ఓసీపీ–5ప్రాజెక్టు 111శాతం, జీడీకే–11గని 86శాతం, జీడీకే–2, 2ఏ గని 47శాతం, జీడీకే–1, 3 గని 57శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. నిర్దేశిత లక్ష్యాల సాధనలో కృషి చేసిన అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి వార్షిక లక్ష్యాల సాధనలో అగ్రగామిగా నిలవాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ డీజీఎం కిరణ్‌బాబు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, సివిల్ ఎస్ఈ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, ఇతర అధికారులు ధనలక్ష్మిబాయి, రాజన్న, వీరారెడ్డి పాల్గొన్నారు.

జీడీకే–11వ గని ఉద్యోగులకు అభినందనలు

మార్చిలో 113శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన జీడీకే–11గని ఉద్యోగులను జీఎం లలిత్‌కుమార్ మంగళవారం అభినందించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. గని ఏజెంట్ శ్రీనివాస్, మేనేజర్ మల్లేశం పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో ప్రత్యేక పూజలు

నూతన ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆర్జీ–1జీఎం కార్యాలయంలో ఫైనాన్స్ విభాగంలో జీఎం లలిత్‌కుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఫైనాన్స్ డీజీఎం లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో 99శాతం బొగ్గు ఉత్పత్తి


పూజలో జీఎం వెంకటయ్య

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2లో 99శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం బండి వెంకటయ్య తెలిపారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 98.70లక్షల టన్నుల లక్ష్యానికి గాను 97.77లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి నిర్దేశిత లక్ష్యాల్లో 99శాతానికి చేరుకున్నట్లు వివరించారు. ఓసీపీ–3 సీహెచ్‌పీ నుంచి 86.73లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి నిర్దేశిత లక్ష్యాలను రక్షణతో సాధించాలని సూచించారు. ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి రాముడు, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్‌కుమార్, ఏజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, సివిల్ డీజీఎం ధనుంజయ, ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

ఫైనాన్స్ విభాగంలో లక్ష్మీపూజ..

నూతన ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకుని ఫైనాన్స్ విభాగంలో జీఎం వెంకటయ్య మంగళవారం లక్ష్మీపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషిచేస్తాం

రామగిరి: ఏపీఏ గనిలో మార్చిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను మంగళవారం జీఎం కొలిపాక నాగేశ్వరరావు వెల్లడించారు. భవిష్యత్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సమష్టిగా కృషి చేస్తామన్నారు. మార్చిలో నిర్దేశించిన 1.28 లక్షల టన్నులకు గాను 0.15 లక్షల టన్నులు అనగా 12శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 0.03 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. 2024–25 ఆర్థికలో అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు 5.20 లక్షల టన్నుల లక్ష్యానికి 4.10 లక్షల టన్నులు అనగా 79శాతం బొగ్గు ఉత్పత్తి, 3.72 లక్షల టన్నుల బొగ్గురవాణా చేసినట్లు పేర్కొన్నారు.

ఆర్జీ–3లో 157శాతం బొగ్గు ఉత్పత్తి

రామగిరి: మార్చిలో ఆర్జీ–3లో 157శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు మంగళవారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు తెలిపారు. ఆర్జీ–3లో 6.08 లక్షల టన్నులకు గాను 9.54 లక్షల టన్నులు అనగా 157శాతం బొగ్గు ఉత్పత్తి, నిర్దేశించిన ఓబీ మట్టి వెలికితీత 40.80 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 39.40 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 97శాతం మట్టి వెలికితీసినట్లు పేర్కొన్నారు. 7.75 లక్షల టన్నుల బొగ్గురవాణా చేసినట్లు వివరించారు. గనుల వారీగా ఓసీపీ–1 గనికి నిర్దేశించిన 3.28లక్షల టన్నుల లక్ష్యానికి 5.79లక్షల టన్నులు అనగా 177శాతం, ఓసీపీ–2 గనికి 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.75 లక్షల టన్నులు అనగా 134శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. 2024–25కి గాను ఆర్జీ–3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 65.11 లక్షల టన్నులు అనగా 104శాతం బొగ్గు ఉత్పత్తి, నిర్దేశించిన ఓబీ మట్టి వెలికితీత 500.90 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 389.52 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 78శాతం, 78.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు. కృషి చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయలని ఆదేశించారు.

ఓసీపీ–3 ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ


మజ్జిగ ప్యాకెట్లు ఇస్తున్న మేనేజర్ భరత్‌కుమార్

గోదావరిఖని: వేసవిని దృష్టిలో ఉంచుకుని సింగరేణి ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3లో సెకెండ్ షిఫ్టు కార్మికులకు మేనేజర్ భరత్‌కుమార్ మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో ఉద్యోగులు కాటన్ వస్త్రాలు ధరించాలని, మంచి నీరు ఎక్కువగా తాగాలని, విధులకు వచ్చేటప్పుడు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గని నాయకులు మహేందర్, డీవైపీఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి


పూజల్లో జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు

రామగిరి: సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనించాలని, ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేయాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు, కొలిపాక నాగేశ్వర రావు ఆదేశించారు. జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ విభాగంలో 2025–26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా మంగళవారం నిర్వహించిన పూజల్లో వారు పాల్గొన్నారు. నూతన ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, ప్రతీ కార్మికుడు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎస్‌వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రఘుపతి సేవలు ప్రశంసనీయం


సన్మానిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3 ఏరియా ఎస్‌వోటూ జీఎంగా గుంజపడుగు రఘుపతి సేవలు ప్రశంసనీయమని జీఎం నరేంద్ర సుధాకర్‌రావు కొనియాడారు. జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో కార్పొరేట్ హెచ్‌ఆర్డీ జీఎంగా పదోన్నతిపై వెళ్తున్న గుంజపడుగు రఘుపతిని మంగళవారం వివిధ గనుల విభాగాధిపతులు, అధికారులతో కలిసి జీఎం సన్మానించారు. ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు సీ.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, అధికారులు బి.వి.సత్యనారాయణ, రాజేంద్రకుమార్, పి.రాజారెడ్డి, జనార్దన్‌రెడ్డి, సుదర్శనం, ధూప్‌సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్‌భాస్కర్, చంద్రశేఖర్, కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.